మన మీ..
వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
07 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com


# చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

**చర్ల అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సైదులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవలు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆశా కార్యకర్తలతో సమావేశమై ప్రజారోగ్యంపై పలు సూచనలు చేశారు. కీటకాల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ముందస్తు అప్రమత్తతతో ఉండాలని, అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకోవడం





వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. ప్రతి జ్వర కేసును తప్పనిసరిగా అనుసరించి, అవసరమైన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

క్షయ వ్యాధి అనుమానితుల నుంచి కఫ నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించాలని, వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి క్షయ రోగిని నిరంతరం పర్యవేక్షిస్తూ చికిత్స పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ రక్తపోటు, మధుమేహం వంటి సంక్రమించని వ్యాధులకు సంబంధించిన పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులో నిర్మాణ పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్.

**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

కస్తూరిబా గాంధీ విద్యాలయంలో నూతనంగా చేపట్టిన భవన నిర్మాణం పనులు నిర్ణీత గడువులో నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు. మండల కేంద్రమైన కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికలవిద్యాలయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర.టి.ఎస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వారి చదువు, పాఠశాలలో



అందుతున్న సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి జి.ఝాన్సీ



సౌజన్య పాఠశాలలోని సమస్యలు, అవసరమైన మౌలిక వసతులపై కలెక్టర్కు వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన సదుపాయాలు గ్రామ సర్పంచ్ బానోతు హిరా లాల్.

**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తుందని తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచి బానోతు హీరాలాల్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీ లావుడియా తండా పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు కే లోతు రాములు గ్రామ సర్పంచ్ హీ రాలాల్ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యా బోధన అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమాన్ని నిర్వహిస్తు విద్యార్థులకు షూస్ దుస్తులు ఉచిత పుస్తకాలు మౌలిక వసతులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తుందన్నారు. విద్యార్థుల పట్ల హెచ్ఎం చూపిస్తున్న నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ప్రశంసించారు.. విద్యార్థులకు ప్రత్యేకంగా ఆటలు నిర్వహించడంతోపాటు మానసిక ఉల్లాసానికి మెడిటేషన్ చేస్తున్నట్టు తెలిపారు. తరగతుల వారిగా పిల్లల యొక్క సామర్థ్యాన్ని వారి ప్రగతిని పరిశీలిస్తే అర్థమవుతుందని పాఠ్య పుస్తకాలను ఉద్దీపకము. ఇంగ్లీష్, గణితము వివిధ సామర్థ్యములలో పిల్లల యొక్క ప్రగతి చదవటం రాయటంలో ముందున్నట్లు తెలిపారు. విద్యార్థుల రైటింగ్ స్కిల్స్ వారి నోటి పుస్తకాలను చూస్తేనే అర్థమవుతుంది




అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాంకుడోత్ గాంధీ గుగులోతు బాబు గుగులోతు కుమార్ లావుడియా లచ్చు నాయక్ అంగన్వాడీ టీచర్ సుజాత ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జేవియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వాలీబాల్ షర్టు.

**- రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన సత్యవతి ఐ హాస్పిటల్ మేనేజ్మెంట్.**

**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**

సత్తుపల్లి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న వాలీబాల్ టోర్నమెంట్లో సత్తుపల్లి జేవియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో సత్యవతి ఐ హాస్పిటల్ మేనేజ్మెంట్ ముందుకు వచ్చింది.సత్తుపల్లిలోని సుమాంజలి ఫోటో స్టూడియో రాము ఆధ్వర్యంలో సత్యవతి ఐ హాస్పిటల్ డాక్టర్ శివాజీ వాలీబాల్ క్రీడాకారులకు టీ-షర్ట కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు.టోర్నమెంట్లో జేవియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని విజయం సాధించాలని డాక్టర్ శివాజీ ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, యువత క్రీడల వైపు మరింతగా అడుగులు వేయాలని కోరారు.ఈ సందర్భంగా వాలీబాల్ కోచ్ ఓకే సాయి కృష్ణతో పాటు జట్టు సభ్యులు డాక్టర్ శివాజీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అందించిన సహాయం తమకు ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని పేర్కొన్నారు.




## తెలంగాణ వాసికి ఆంధ్రాలో దక్కిన గౌరవం.

**- సత్తుపల్లి చిత్రకారుడు పిచ్చయ్యను ప్రశంసించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు.**

**సత్తుపల్లి అక్టోబర్ 06 మీ వార్త అర్ సి:**

ఒంగోలు పట్టణ 150 వసంతాల ప్రస్తానం సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో జరిగిన చిత్రలేఖన పోటీలలో సత్తుపల్లి ప్రాంత ప్రముఖ చిత్రకారుడు పల్లం పిచ్చయ్య ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు అందుకున్నారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను మాజీ ఉప రాష్ట్రపతి




వెంకయ్య నాయుడు అభినందనలు అందచేశారు.ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ పోటీలో ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖ, వ్యక్తులు, కట్టడాలు, వారసత్వ సంపద, సంస్కృతి, వివిధ సంఘటనలు ఇతి వృత్తాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో చిత్రలేఖన పోటీలను ఇటీవల నిర్వహించారు. వీటన్నిటి సమ్మేళనంగా పిచ్చయ్య గీసిన చిత్రం ద్వితీయ బహుమతి సాధించి వెంకయ్య నాయుడు ప్రత్యేక ప్రశంశలు పొందింది. సోమవారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో పిచ్చయ్య బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా పిచ్చయ్యను సృజన సాహితీ సమాఖ్య అభినందనలు తెలిపింది.

## ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్ దశా దిశా నిర్దేశం

**- అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్.**

**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

సింగరేణి మండలంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని సకాలంలో వాటిని అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మండల అధికారులకు దశ దిశ నిర్దేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ఆధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి. ఇందిరమ్మ ఇండ్లు, ఇంకుడుగుంతలు, విద్యాలయాలకు అదనపు ఏకరూప దుస్తులు, సంక్షేమ శాఖ పనులు తదితర అంశాల పై సమీక్షించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ పూర్తయిందని ఎంఈఓ ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించి జరుగుతున్న పనులపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మ ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు స్పెషల్ అధికారి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పోషక పదార్థాల ప్రదర్శనను సందర్శించిన జిల్లా కలెక్టర్.

**కారేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను జిల్లా




కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాహార పదార్థాలను పరిశీలించి, వాటి వినియోగం, పోషక విలువలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం, స్థానికంగా లభించే చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఐసిడిఎస్ పిడి ఆలేటి ప్రమీల, కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కె.ఉమా ఉన్నారు.

## కిడ్నీ వ్యాధితో మహిళకు ఆర్థిక కష్టాలు.

**- కుటుంబ సభ్యులు నిత్యవసర వస్తువుల ఆర్థిక సాయం అందజేశారు.**

**చర్ల అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**

మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన మెంతుల దుర్గ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. వ్యాధి తీవ్రత కారణంగా ఆమె ఇంటికే పరిమితమై వైద్య చికిత్స పొందుతున్నారు. అనారోగ్యంతో ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఇప్పటికే వైద్య పరీక్షలు, మందులు, చికిత్స కోసం ఖర్చులు అధికమవుతుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ అవసరాలు తీర్చుకోవడంతో పాటు వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారిందని తెలిపారు.



దుర్గ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు స్పందించి అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు. మానవతా దృక్పథంతో దుర్గకు అండగా నిలిచి వైద్య చికిత్సకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ జి ఎఫ్. 70వ జోనల్ స్థాయి పోటీలలో సత్తా చాటిన భద్రాచలం మైనారిటీ పాఠశాల విద్యార్థులు.

**చర్ల అక్టోబర్ 06 మన మీ వార్త:**



చర్ల లో జరిగిన ఎస్ జి ఎఫ్ భద్రాచలం జోనల్ స్థాయి పోటీలలో, వివిధ కేటగిరీలలో ప్రతిభ కనపరిచిన 9 మంది భద్రాచలం మైనార్టీ పాఠశాల విద్యార్థులు,
1. ఎస్ డి. అస్లాం, 2. ఏ. చంద్రశేఖర్ 3. ఎస్.కె. అఖిల్ 4.వి. చేతన్, 5. దిల్షాద్ 6. ఎస్.కె. అన్వర్, 7. ఆర్. హర్షిత్ కుమార్ 8. ఎస్.కె. మహబూబ్ పాషా 9. ఎస్.కె. సాబీర్ పాషా జిల్లా స్థాయికి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్.మాధురి మేడం, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అదేవిధంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పి ఈ టి అనిత, సిహెచ్. రాంబాబు లను అభినందించడం జరిగింది.

## అందరికీ అన్ని సందర్భాల్లో ఆదర్శంగా అశ్వరావుపేట ఎమ్మెల్యే.

**అశ్వరావుపేట అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో ఆటో ప్రమాదానికి గురై వ్యవసాయ కూలీలు గాయపడగా, ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వెంటనే స్పందించారు. ఆయన తన పర్యటనను పక్కనపెట్టి క్షతగాత్రుల వద్దకు వెళ్లి వారి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా గాయపడిన కూలీలను తన సొంత వాహనంలోనే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాధితులకు వెంటనే మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు. ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించడంతో స్థానికులు ఎమ్మెల్యే స్పందించిన తీరును అభినందించారు.

## అండర్--20 కబడ్డీ పోటీలకు ఆహ్వానం

**అశ్వరావుపేట అక్టోబర్ 6 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ఇండోర్ మైదాన క్రీడా ప్రాంగణంలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనే అండర్--20 కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా టిపిసిసిఅధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నని జిల్లా కలెక్టర్ అంకిత్ని, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని స్వయంగా కలిసి అండర్--20 కబడ్డీ పోటీల ఆహ్వాన పత్రికలను అందజేశారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి యువ క్రీడాకారులు పాల్గొనే ఈ కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు క్రీడాభిమానులు సహకరించి భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేలా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**కామేపల్లి, అక్టోబర్ 6 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం బర్లగూడెం, గోవింద్రాల తదితర గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, పంపిణీ, రికార్డుల నిర్వహణ



తదితర అంశాలను పర్యవేక్షించారు. పలు సూచనలు డీలర్లకు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజి స్ట్రీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.

డిజిల్ క్రాప్ బుకింగ్ ప్రక్రి యను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని డిజిటల్ బుకింగ్ సర్వేయర్లను కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏవో బి.తారా దేవి, ఏ ఈ ఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి వైద్యశాలను సందర్శించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

**కామేపల్లి, అక్టోబర్ 6 మీ వార్త ప్రతినిధి :**





కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఉపసర్పంచ్ అజ్మీర నాగమణి రవి, వార్డు సభ్యులు ఏనూటి శ్రీను, అజ్మీర అఖిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పిచ్చికుక్క కాటు బాలుడికి అందిస్తున్న వైద్య సేవలు వివరాలను డాక్టర్ శ్రీదేవి, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డులను కూడా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవల వివరాలను డాక్టర్ శ్రీదేవి వారికి వివరించారు.

# దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: కొండపల్లి శ్రీధర్ రెడ్డి

- ఎన్నికల హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలి: కొండపల్లి శ్రీధర్ రెడ్డి.

**నేలకొండపల్లి అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి:**







ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఎవరికీ తీసిపోరని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం, సహకారం అందిస్తే అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటగలరని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగుల సంక్షేమ పథకాలు, వారికి అందుతున్న సహాయాలు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో స్వయం ఆధారితంగా ఎదగాలని శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

**ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి, వారి ఓట్లు తీసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమని శ్రీధర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. దివ్యాంగులు ఎవరి దయాదాక్షిణ్యాల కోసం ఎదురుచూసే పరిస్థితి రావద్దు. వారు కూడా ఈ సమాజంలో గౌరవంగా, ఆత్మగౌరవంతో జీవించే హక్కు కలిగిన పౌరులు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుని దివ్యాంగుల పెన్షన్‌ను వెంటనే రూ.6,000కు పెంచాలి. దివ్యాంగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. పెన్షన్ రూ.6,000కు పెంచే వరకు దివ్యాంగుల పక్షాన బీజేపీ పోరాడుతుంది. అవసరమైతే దివ్యాంగులతో కలిసి ఉద్యమాన్ని చేపడతాం" అని శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. దివ్యాంగుల కష్టాలను, వారి కుటుంబాల ఆవేదనను రాజకీయ లెక్కలుగా చూడకుండా మానవీయ కోణంలో ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు. దివ్యాంగుల కన్నీళ్లు తుడిచే వరకు, వారి హక్కుల కోసం బీజేపీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నెలరోజులపాటు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు చేరువై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులతో శ్రీధర్ రెడ్డి ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగులకు స్వయంగా స్వల్పాహారాన్ని వడ్డించి, వారితో ఆత్మీయతను పంచుకున్నారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు పాగతి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ చైర్మన్ చలమయ్య, బీజేపీ జిల్లా నాయకులు నున్న రవికుమార్, అనంత ఉపేందర్ గౌడ్, కోటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణ పోషణ పై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి.

- పశువులకు వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి.
- పొన్నెకల్ లో మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురేందర్.

**కామేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**



పశువుల ఆరోగ్య పరిరక్షణ పోషణ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్యం సహాయం పొందాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పురేందర్ పిలుపునిచ్చారు.

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామం లో మంగళవారం ఐసీఏఆర్ --ఎన్ఎంఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు సారథ్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పాడి పశువులు, మేకలు, గొర్రెలకు పలు రకాల పశు వైద్య సేవలు అందించారు. ఆవులు, గేదెలలో గర్భకోశ, సంతానోత్పత్తికి సంబంధించిన సమస్యలకు చికిత్సలు, సాధారణ వ్యాధులకు వైద్య సేవలు అందించారు. దూడలు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు, అవసరమైన టీకాలు, ఇతర వైద్య సేవలు అందించారు. పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మందులు, పోషణ సంబంధిత సామగ్రిని రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఐసీఏఆర్-- ఎన్ఎంఆర్ఐ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో పాడి పశువుల పెంపకం, మేకలు గొర్రెల పెంపకం, పశువుల పోషణ, సంతానోత్పత్తి, వ్యాధుల నివారణ, శాస్త్రీయ పశుపోషణ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ డైరెక్టర్, ఎన్ఎంఆర్ఐ శాస్త్రవేత్తలు, ఖమ్మం జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురేందర్, వైరా ఈడి డి ఎల్ డి ఏ డాక్టర్ కిషోర్, తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రమేశ్‌బాబు, ఏడీ డాక్టర్ పందారి బాబు,డాక్టర్ రూఫ్‌కుమార్, డాక్టర్ గంగాధర్, పారా సిబ్బంది వెంకటేశ్వర్లు, శిరీష, కార్తీక్, వంశీ, శరత్, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రులు నాగు, ధర్మ, లక్ష్మయ్య,స్థానిక, సమీప పంచాయతీల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,పాడి రైతులు, మేకలు,గొర్రెల పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ మెగా పశువైద్య శిబిరం ద్వారా పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# హమాలీలను విస్మరిస్తే సహించేది లేదు ఉద్యమించక తప్పదు.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి:
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నవీన్ రెడ్డి.

**కామేపల్లి అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**





హమాలీ కార్మికులను విస్మరిస్తే సహించేది లేదని, ఉద్యమించక తప్పదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆల్ ఇండియా హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కామేపల్లి లో సిఐడియూ మండల కన్వీనర్ బాదావత్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన హమాలీ వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. జిల్లాలోని హమాలీ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసి అసంఘటిత కార్మికులుగా నమోదు చేయడంతో పాటు సామాజిక భద్రత పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులందరికీ హెల్త్ కార్డులు జారీ చేసి ఉచిత వైద్య సేవలు, ప్రమాద బీమా, సహజ మరణ పరిహారం వంటి ప్రయోజనాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు నెలకు కనీసం రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వారికి ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పని ప్రదేశాల్లో మంచినీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. హమాలీ పని చేస్తూ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ప్రమాద బీమా/పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఐఎల్ఓ తీర్మానాల ప్రకారం 50 కిలోలకుపైగా బరువున్న బస్తాలను నిషేధించాలని కోరారు. హమాలీ కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా హమాలీ నగర్ ఏర్పాటు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. హమాలీల హక్కులు, సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కూచిపూడి నరేష్, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ముత్తయ్య, రాము, గోపయ్య, మహేష్, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కరకగూడెం మండలం.

- ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలి: బీజేపీ మండల అధ్యక్షుడు జుజ్జూరి నరేష్ పిలుపు

**కరకగూడెం అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి:**



మన రాష్ట్ర పాలనా వ్యవస్థలో శాసనమండలి (పెద్దల సభ) అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోంది. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుని, ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కరకగూడెం మండల భారతీయ జనతా పార్టీ తరపున నేను పిలుపు నిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ప్రజల సమస్యలను చట్టసభల దృష్టికి తీసుకెళ్లే సరైన ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనది. శాసనమండలి అనేది వివిధ రంగాల్లో అనుభవం, పరిజ్ఞానం కలిగిన ప్రతినిధులు తమ అభిప్రాయాలను చట్టసభలో వ్యక్తం చేసే వేదికగా నిలుస్తుంది. ముఖ్యంగా విద్య, ఉపాధి, నిరుద్యోగం, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యా సంస్థల అభివృద్ధి, పారిశ్రామిక అవకాశాలు వంటి అంశాలపై పట్టభద్రుల తరపున సమర్థవంతంగా గళం విప్పేందుకు ఈ ఎమ్మెల్సీ స్థానం ఎంతగానో ఉపయోగపడుతుంది. పట్టభద్రుల సమస్యలు సమాజం, రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయి. కాబట్టి, అర్హులైన విద్యావంతులందరూ ఓటరు నమోదు కోసం అవసరమైన పత్రాలతో 06/11/2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆన్‌లైన్ నమోదు విధానం: తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అధికారిక వెబ్‌సైట్ ( సీఈఓ తెలంగాణ) ను సందర్శించి, ఎమ్మెల్సీ ఫామ్ గ్రాడ్యుయేట్ 18 ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా మీ వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చు. పట్టభద్రుల ఓటు ప్రజాస్వామ్యానికి బలం. మన ఓటు ద్వారా మన సమస్యలకు చట్టసభలో స్వరం కల్పిద్దాం. రాబోయే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, అభ్యర్థుల సమర్థతను, నిబద్ధతను సరిగ్గా పరిశీలించి మీ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో నాతో పాటు బీజేపీ జిల్లా ప్రతినిధి శ్రీరామచంద్రయ్య గారు, పార్టీ నాయకులు పూణెం శంకరయ్య, పోలబోయిన కృష్ణ, జాడి సమ్మయ్య, నందిగామ ప్రసాద్ చారి, బొల్లికొండ రవి కిరణ్ గొగ్గల శ్రీను, సత్యం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారె.

– విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులు.

**దమ్మపేట అక్టోబర్ 06 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం, జగ్గారం, నాగుపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు.పట్వారిగూడెం గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కొండా వెంకటలక్ష్మి కుటుంబానికి నాగుపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మారగాని విజయ కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన ఒక్కొక్కటి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోళ్ల నారాయణని పరామర్శించారు .టీఎం గుంపు గ్రామంలో కంటి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వగ్గెల ముత్యాలరావుని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బూరుగుగుంపు గ్రామంలో కిందపడటంతో చేయి విరిగిన వార్డు సభ్యురాలు సోయం బాలనాగమణిని పరామర్శించారు.

నాగుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. మారగాని నాగేశ్వరరావు ,మట్టా రమణ , ఊకే రాజేష్ , బొబ్బిలి శ్రీనివాసరావుకి మంజూరైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, డిఈ బద్రుపవార్, ఏడీఈ వెంకటరత్నం, ఏఈ రమేష్, ఎల్ఐలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఎస్ఎల్ఐ రత్నాజీ, బూర్గుల ప్రసాద్, సర్పంచులు కూరం అర్జున్ రావు, వంకా జానకి రాముడు, ఇస్లావత్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం శ్రీనివాసరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కుంపటి వేణు, ఎస్ వెంకట్రావు, వాడె మారగాని నాగేశ్వరరావు, వెలివెల శ్రీను, తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ పి.ఆర్ గ్రాండ్‌లో ఘనంగా ఉమ్మడి వరంగల -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం.

– జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్ళూరి అధ్యక్షతన, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహణ.

– ఓటర్ నమోదును అత్యధికంగా చేపట్టాలని శ్రీ రామ్ తాళ్ళూరి పిలుపు.

**ఖమ్మం, అక్టోబర్ 06,మీ వార్త ప్రతినిధి :**





ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం నగరంలోని హోటల్ పి.ఆర్ గ్రాండ్ హోటల్ పి అర్ గ్రాండ్ లో కీలక సన్నాహక సమావేశం జరిగింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్ళూరి గారు అధ్యక్షతన, జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడాల శ్రీనివాస్ గారు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.?ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన శ్రీ రామ్ తాళ్ళూరి గారు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని మండలాలు, అలాగే ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల ఎన్నికల కోఆర్డినేటర్లతో ముఖాముఖిగా మాట్లాడారు. ఇప్పటివరకు ఆయా ప్రాంతాల్లో ఓటరు నమోదు ప్రక్రియ ఏ విధంగా సాగింది, ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు, కోఆర్డినేటర్లు పనిచేస్తున్న తీరును సమీక్షించిన ఆయన, నమోదు ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి పలు కీలక సలహాలు, సూచనలు చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి అత్యధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను సమన్వయంతో తీసుకోవాలని పిలుపునిచ్చారు.?అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి విద్యావంతులైన పట్టభద్రులకే ఉందని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై శాసనమండలిలో నిర్భయంగా ప్రశ్నించే గొంతుకగా నిలబడతానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో కోఆర్డినేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడతానని ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోఆర్డినేటర్లు మిరియాల రామకృష్ణ, రామ్ యాదవ్, బండి నరేష్, బండారి రామకృష్ణ, యాసంనేని అజయ్ కృష్ణ, ఉత్తమ్ రాజ్, రమణ కుమార్, స్రవంత్ కన్నా, నరేష్, నగేష్, గంగాధర్, అచ్యుత్, మణికంఠ, శ్రీకాంత్, కళ్యాణ్, గంజీ ఉదయ్, వీర మహిళలు విజయలక్ష్మి, నిర్మల, మౌనికతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అగ్నిమాపక భద్రత తప్పనిసరి

**ఆదిలాబాద్ ఘటన నేపథ్యంలో ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు చేపట్టాలి**

**తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్**




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల ఆదిలాబాద్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో భద్రతా ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు, వారి బంధువులు, వైద్యులు, సిబ్బంది నిరంతరం ఉంటారని, ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

**అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలి:**

ప్రతి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు (డీఎంహెచ్‌వోలు) ఆసుపత్రులను స్వయంగా తనిఖీ చేయాలని కోరారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలు, అత్యవసర హెచ్చరిక వ్యవస్థలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ భద్రత మరియు అగ్నిమాపక శాఖ అనుమతులను పరిశీలించాలని సూచించారు. నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తుగా భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దాలని పేర్కొన్నారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిలుకర రవికుమార్ కోరారు.

## నకిరేకల్ కమల్ గార్డెన్ లో ఆత్మ శిక్షణ

– అంతర పంటలపై రైతులకు అవగాహన



**నల్గొండ :** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని కమల్ గార్డెన్ లో వ్యవసాయ శాఖ – నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఆత్మ – ఆర్ పి ఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఎల్ డి ఓ లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధాన పంటతో పాటు అంతర పంటలు వేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, నేల సారం పెరుగుతుందని తెలిపారు.అంతర పంటల సాగులో మెళకువలు, సబ్సిడీతో వచ్చే విత్తనాలు, పరికరాల గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు?



ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా లేదా మెజారిటీ సభ్యుల ఆమోదంతోనే ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ చట్టప్రకారం నడుచుకోవాలని హితవుపలికింది. ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఎన్నికల సంఘంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ వ్యవహారంపై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. అలాగే సీఈసీ, ఈసీలకు చట్టపరంగా ఇచ్చిన ప్రాసిక్యూషన్ మినహాయింపు చెల్లుబాటుపై కూడా విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎన్నికల సంఘం తీసుకున్న ఏ నిర్ణయమైనా చట్టవిరుద్ధమని తేలితే దాన్ని తక్షణమే రద్దు చేస్తామని తేల్చిచెప్పింది. అయితే ఈసీ తీసుకున్న నిర్ణయాలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు సుప్రీం నిరాకరించింది.

**ఫారం 6లో మార్పులను ఆమోదించలేదు : సుప్రీం**

మరోవైపు కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం (ఈసీ) ఉపయోగించే ఫారం 6లో మార్పులను తాము ఆమోదించలేదని సుప్రీంకోర్టు సోమవారం వెల్లడించింది. 2025లో ఈ ఫారంలో ప్రవేశపెట్టిన అనుబంధ పత్రంపై చెలరేగిన వివాదం నేపథ్యంలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే సెప్టెంబర్ 28న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎన్నికల సంఘం ఈ వివాదంపై స్పందిస్తూ ఫారం 6కు జతచేసిన ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించినట్లు తెలిపింది.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసిన ఏనూటి శ్రీను

– కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని వినతి

**కామేపల్లి, అక్టోబర్ 6 మీ వార్త ప్రతినిధి :**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు ఏనూటి శ్రీను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.కాలనీల్లో సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి నిధులు, ప్రధాన సెంటర్లలో డూమ్ లైట్లు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని శ్రీను ఎమ్మెల్యేను కోరారు.దీంతో ఎమ్మెల్యే స్పందించి సానుకూలతను వ్యక్తం చేసినట్లు శ్రీను తెలిపారు.

## ప్రధాని మోదీ సేవాభావం అందరికీ ఆదర్శం: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూ. గో :**ప్రధాని మోదీ సేవాభావం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి మండలం రామవరంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం పురస్కరించుకుని గత నెల 17 నుండి ఈ నెల 17 వరకు చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా సేవా జ్యోతి యాత్రను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన సేవ భావాన్ని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గొల్లు హేమతులసి, గిరడా గంగాభవాని,కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భుజం నుంచి ఛాతీలోకి వ్యాపించిన భారీ కణితి తొలగింపు

**ఎనిమిది గంటల పాటు శస్త్రచికిత్స విజయవంతం**

**కింగ్ కోఠి కామినేని వైద్యుల అరుదైన ఘనత**



**హైదరాబాద్ :** భుజం నుంచి మెడ, ఛాతీ లోపలి భాగం వరకు వ్యాపించిన ఓ భారీ 'క్లావిక్యులర్ ట్యూమర్'ను కింగ్‌కోఠి కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా తొలగించారు. కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జరీ (సిటీవిఎస్), సర్జికల్ ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలకు చెందిన నిపుణుల బృందం సుమారు 8 గంటల పాటు శ్రమించి 62 ఏళ్ల నాగయ్యకు ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నాగయ్య శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముఖం వాపు వంటి సమస్యలతో సెప్టెంబర్ 9న ఆస్పత్రిలో చేరారు. వైద్య పరీక్షల్లో ఆయన కాలర్‌బోన్ (క్లావికిల్) లోపలి చివరి భాగం నుంచి ఏర్పడిన భారీ కణితి మెడతో పాటు ఛాతీలోని మీడియాస్టినమ్ వరకు వ్యాపించినట్లు గుర్తించారు. దాంతోపాటు థైమస్ గ్రంథి వాపును సైతం గుర్తించారు. ఈ కణితి శ్వాసనాళంతో పాటు అయోర్టిక్ ఆర్చ్, కుడివైపు బ్రాకియోసెఫాలిక్ ఆర్టరీ, ఎడమవైపు సబ్‌క్లావియన్, కామన్ కరోటిడ్ వంటి ప్రధాన రక్తనాళాలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సిటీ సర్జన్ డాక్టర్ మునునూరు రవికిరణ్ తెలిపారు. కణితి పరిమాణం, కీలక అవయవాలపై దాని ప్రభావం దృష్ట్యా వివిధ విభాగాల వైద్యులు చర్చించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 16న సిటీవిఎస్ సర్జన్ డాక్టర్ మునునూరు రవికిరణ్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శివకుమార్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సందీప్ శ్రీరామ్ బృందం శస్త్రచికిత్స పూర్తి చేసింది. శ్వాసనాళంపై ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ చైతన్య, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రాకేశ్ బ్రాంకోస్కోపీ సాయంతో ఇంట్యూబేషన్ చేసి శ్వాసమార్గాన్ని సురక్షితంగా నిర్వహించారు. ప్రస్తుతం బాధితుడు నాగయ్య పూర్తిగా కోలుకోవడంతో సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు వెల్లడించారు.

## సింగరేణి కార్మికులకు పండుగ అడ్వాన్స్ అమౌంట్ ను పెంచాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జి.ఎమ్ ఆఫీసు నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్ వెంకటరమణ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టీయూసీ నాయకు లతో కలిసి పండుగ అడ్వాన్స్ పెంచాలని మెమొరండం ఇవ్వడం జరిగింది, జి.యం తోపాటు ఎస్.ఓ.టు.జి.ఎం గోవిందరావు, ఏజీఎం(ఈ అండ్ ఎం)వి.రామకృష్ణ, పీవీకే గ్రూప్ ఏజెంట్ రామ్ బరోస్ మాహతో లు పాల్గొన్నారు, సింగరేణి కార్మికులకు గత కొన్ని సంవత్సరాల నుండి వారి వారి ఆప్షనల్ ఆధారంగా పండగ అడ్వాన్స్ అమౌంట్ 25000/- వేల రూపాయలు ఇచ్చుచున్నారు. ఇట్టి అమౌంట్ ను ఉద్యోగుల నెలసరి జీతభత్యం నుంచి రికవరీ చేసుకుంటూ ఇవ్వడం జరుగుతుంది.మా మనవి ఏమనగా ప్రస్తుతం నిత్యవసరాలు, పండుగలకు నూతన వస్త్రాలు కొనాలంటే వాటి రేట్లు పెరగడం వల్ల అడ్వాన్స్ ఇచ్చే 25000 సరిపోకపోవడం లేదు, ఈ అడ్వాన్స్ అమౌంటు ఎలాగూ కార్మికుల నెలసరి జీతభత్యం నుండి రికవరీ చేసుకుంటారు కాబట్టి అడ్వాన్స్ అమౌంట్ ను 25,000 నుండి పెంచినట్లయి తే కార్మికులు చాలా ఆనందం గా వారి యొక్క ఉద్యోగాలు చేస్తూ కంపెనీ పురోభివృద్ధికి వారి వంతు సహకారం అంది స్తూ వారి కుటుంబాలతో ఆనందంగా ఉంటారని, అడ్వాన్స్ పెంచి ఇవ్వగలరని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా జిఎం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది




# రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



## భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



## 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు



చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.



# అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.

